సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
బుధవారం 05 మార్చి 2025 | పేజీలు : 4




# పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు

# కాంగ్రెస్‌లో కీచురాళ్ల రొద

**పదవుల కోసం పార్టీనే భ్రష్టు పట్టించే నేతలు**

**- గట్టిగానే వార్నింగ్ ఇచ్చేలా మీనాక్షి నటరాజన్ చర్యలు**

మిగతా 4లో



# ఫార్మా రైతులకు సిపిఎం పార్టీ అండగా ఉంటాం

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

-రైతులకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని డిమాండ్

-బలవంత భూసేకరణ ఆపేయాలని డిమాండ్

-ఫార్మా రైతులకు స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి






# యువత సామాజిక స్పృహ పెంపొందించుకోవాలి

**యువత ను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తాం**

**రాజకీయాల్లో ఉండే ప్రతి ఒక్కరు బాధ్యత గా సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలి**

**నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవ చేసే యువకులతో టీం లు ఏర్పాటు చేయాలి**

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

నాంపల్లి మార్చి 4 (సూర్య టుడే):
ఒక వైపు రాజకీయాలు, మరో వైపు సామాజిక కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. తన మాతృ మూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం లో మూడు విడతలు ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 453 మంది కి ఉచిత కంటి ఆపరేషన్ లు చేయించారు. ఈ నెల 9 ఆదివారం రోజున నాంపల్లి మండల కేంద్రంలో నాలుగవ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం లో స్థానిక నాయకులను, యువత ను భాగస్వామ్యం చేసేలా హైదరాబాద్ లోని తన నివాసంలో నాంపల్లి నాయకులతో సమావేశం నిర్వహించారు. రాజకీయాలలో ఉండే ప్రతిఒక్కరు సామాజిక సేవ అలవరుచుకోవాలని సూచించారు. తద్వారా రాబోయే తరాన్ని సామాజిక బాధ్యత గల మనుషులుగా తయారు చేయవచ్చని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవ చేయాలనే ఆసక్తి ఉన్న యువకులతో టీం లు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. యువకులను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం వల్ల వారిలో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని , ఇది సమాజానికి చాలా మేలు చేస్తుందన్నారు.

# నేటి నుండి 25 వరకు ఇంటర్ మీడియట్ పరీక్షలు...

- జిల్లాలో ఈనెల 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు ఇంటర్ మీడియట్ - పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్.ఎస్.(144 సెక్షన్) అమలు...

-ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని రకాల

-పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం...

-నల్గొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాలలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయానున్నారు...

-పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు నిషేధం...

-పరీక్ష కేంద్రాల వద్ద నుండి 500 మీటర్ల వరకు గుంపులుగా ఉంటే చర్యలే...



నల్గొండ మార్చి 4 (సూర్య టుడే): పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రభుత్వము ఆదేశించిన సమయంలోనే సమయపాలన చేయాలి.అభ్యర్థులు తమవెంట పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు, ఎలక్ట్రాన్ వస్తువులకు అనుమతి లేదు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లే ముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి అభ్యర్థులు సహకరించాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

# చించోడు గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభించిన షాద్ నగర్ ఏసిపి రంగస్వామి.



## గ్రామస్తులను అభినందించిన ఎసిపి

షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 4)
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసు వారి సూచన మేరకు ఫరూక్ నగర్ మండలంలోని చించోడ్ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి
సిసి కెమెరాలు ప్రారంభించిన షాద్ నగర్ ఏసిపి రంగస్వామి సార్, ప్రారంభోత్సంలో షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ మరియు సిబ్బంది,స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.. ఒక సీసీ కెమెరా
100 మందితో సమానమని, దొంగతనాలు మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసినప్పుడు పోలీసులకు సీసీ కెమెరా ల ద్వారా కీలకమైన సమాచారం దొరికి దొంగలను పట్టుకోవచ్చని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలి అని అన్నారు.ఇప్పటికే చించోడ్ గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేదం నడుస్తున్నది.సీసీ కెమెరాల ఏర్పాటు విశయంలో చించోడే గ్రామాన్ని ఇతర గ్రామాలు ఆదర్శంగా తీసుకోవాలని, సూచనలు ఇచ్చారు. గ్రామస్తులను యువకులను అభినందించారు.

# పరీక్షలవేళ భయాందోళన వద్దు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 4ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు భయాందోళనకు గురి కావద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడులో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 5 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఇంటర్ బోర్డు నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. సమయాన్ని పాటిస్తూ విద్యార్థులు 30 నిమిషాల ముందే పరీక్షల కేంద్రానికి వెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఏమైనాసమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ ని సంప్రదించవచ్చు నని ఆయన అన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### ఎద్దుల శకుటం పైన ఏర్పాటుచేసిన మగ్గం పై స్వామి-అమ్మవార్ల పట్టు వస్త్రాల తయారి





చండూరు మార్చి 4 (సూర్య టుడే): చండూరు మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనము, అంకురార్పణ, మంటపారాధన, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో స్వామి, అమ్మవార్లకి ధరింపజేసే పట్టు వస్త్రాలను 50జతల ఎద్దుల శకటము(ఎద్దుల బండి)పై సృష్టించి బ్రహ్మాండమైన ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో, భక్తులు భారీసంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు సహకరిస్తున్న వారందరికీ ఆలయ చైర్మన్ రావిరాల నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ కమిటీ అవగాహన సదస్సు



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 4 రాయపోల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఇందిరమ్మ కమిటీ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, రాయపోల్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో కె. వెంకటమ్మ, హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏఈ రామచంద్రయ్య, సెక్రటరీ అలివేలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిట్టల శేఖర్, గోదల శ్రీనివాస్ రెడ్డి, హనుమండ్ల నరేందర్, రాసుల రాములు, మంకాల లావణ్య, అచ్చన విజయ పాల్గొన్నారు.

# కిష్టాపురం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే ని ఆహ్వానించిన - కిష్టాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



చండూర్ మార్చి 4 (సూర్య టుడే):మంగళవారం రోజు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి కిష్టాపురం గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరు కావాలని కిష్టాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నందిపాటి రాధా రమేష్, ఆలయ చైర్మన్ మునుకుంట్ల కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్, పంతంగి రవి, మాలుగు శ్రీను, నందిపాటి లింగయ్య, బోయ సురేష్, నేరూడి శేఖర్, ఇరటి వీరేష్, ఐతరాజు వేణు, ఎండి నజీర్, జాజుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పొలంలో రైతులు నీటిని పొదుపు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి రవినాథ్



యాచారం సూర్య న్యూస్ (మార్చి 04):. వరి నాటు వేసిన రైతులకు నీటిని పొదుపు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ రైతులకు తెలియజేశారు. మంగళవారం మంతన్ గౌరెల్లి, నల్లవెల్లి, చింతపట్ల, నంది వనపర్తి గ్రామాలలో రైతులతో కలిసి వరి పొలాలను పరిశీలించారు. శీతాకాలంలో భాగంగా ఎండలు అత్యధికంగా ఉండడం వలన నీటిని అవసరానికి కనుకూలంగా వాడుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. రబీలో వరి నాటును కాపాడుకోవలసినట్టి బాధ్యత రైతులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వసంత, సంతోష్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు

నల్గొండ మార్చి 4 (సూర్య టుడే): స్థానిక నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో ఈరోజు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న బి.ఎ/బి.కామ్,/బి.జెడ్.సి. అలాగే పీజీ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు డిగ్రీ అనంతరం వివిధ విశ్వవిద్యాలయాలు నిర్వహించే ప్రవేశ పరీక్షలు, అదేవిధంగా కేంద్ర, మరియు రాష్ట్రస్థాయిలో అలాగే ప్రైవేటు లో గల ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాలియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.మహమ్మద్ హసేన సుదీర్ఘమైన ఉపన్యాసం ద్వారా గ్రూప్ -1 మొదలుకొని, కానిస్టేబుల్ లాంటి ఉద్యోగాలకు, అలాగే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వారి ఉద్యోగాలకు సిలబస్ మరియు రాత పరీక్ష విధానం, అదేవిధంగా వివిధ విశ్వవిద్యాలయాలు నిర్వహించే పీజీ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని నోటిఫికేషన్ల వివరాలను పరీక్ష విధివిధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సముద్రాల ఉపేందర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. పరంగి రవి, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్. బత్తిని నాగరాజు, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వెల్దండ శ్రీధర్, టి.ఎస్.కె.సి. కన్వీనర్ డాక్టర్. అనిల్ అబ్రహం, జంతు శాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్. గంజి భాగ్యలక్ష్మి, వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.





## నార్కట్ పల్లి మండలం అమ్మనబోలు మూసి పరివాహక ప్రాంతంలో ఇసుక రీచ్ లను ఆకస్మిక తనిఖీ చేసిన - నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

చండూర్ మార్చి 4 (సూర్య టుడే): అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు. అక్రమ ఇసుక రవాణా అడ్డు కట్ట వేయుటకు చెక్ పోస్ట్ ఏర్పాటు. ప్రతి వాహనాల వివరాలు సేకరించి నోట్ చేసుకోవాలని సిబ్బందికి ఆదేశం. అక్రమ ఇసుక తరలించిన వారికి సహకరించిన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరిక.



## నెల్వవలపల్లి లో ఘనంగా రథోత్సవం

చింతపల్లి. సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్ 4 చింతపల్లి మండల పరిధిలోని నెల్వాలపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మో త్సవాల సందర్భంగా ఘనంగా స్వామి వారి రథోత్సవాన్ని పురవీధుల గుండా యువకులు ఎంతో ఉత్సాహంతో స్వామివారి



రధాన్ని లాగారు. ఈ సందర్భంగా గత వారం రోజుల నుండి వివిధ కార్యక్రమాలతో స్వామివారి బ్రహ్మోత్సవాలు గ్రామంలోఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా మంగళవారం స్వామివారిని రథోత్సవం పై తీసుకువచ్చి ఆనవాయితీగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తుల నడుమ ఓం నమశ్శివాయ అంటూ ఎంతో ఉత్సాహంగా యువకులురథోత్సవాన్ని లాగారు. ప్రతి ఎట మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతోకన్నుల పండుగ గా భక్తి కోలాటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా నలుమూల నుండి విచ్చేసిన భక్తులు స్వామివారి ని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నా రు. ఈ సందర్భంగా కోలాటాలు, ఒంటెలు, గుర్రాలుఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య ఆధ్వర్యంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు వివిధ పార్టీల నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, జి.శ్రీనివాస్ రెడ్డి, వేద పండితులు గొట్టి ముక్కల నరసింహ్మ శర్మ, ఆలయ పూజారి నర్రాముల, జంగయ్య యాదవ్, వీర మల్లయ్య, చింతపల్లి ప్రెస్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల వెంకటేశ్వర్లు కడారి మల్లయ్య, షరాబు వెంకటయ్య, జి. మణిపాల్ రెడ్డి, గొడ్డటి మధు యాదవ్, గజ్జల వెంకటరెడ్డి, వీరితో పాటు గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫార్మా రైతులకు సిపిఎం పార్టీ అండగా ఉంటాం



యాచారం సూర్య న్యూస్ (మార్చి 04):. ఫార్మా రైతులకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ భరోసా ఇచ్చారు. మంగళవారం ఫార్మా రైతులతో మేడిపల్లి గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ అధ్యక్షతనతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత కెసిఆర్ ప్రభుత్వంలో 2013 చట్టం ప్రకారం ఫార్మా రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో చెరువులు కుంటలు బావులు బోర్లు వ్యవసాయం అనువైన భూములకు సాగునీరు అందించే ప్రాంతమని గుర్తు చేశారు. రైతులు వ్యవసాయంతోని జీవనోపాధి సాగుతుందని అన్నారు. అటువంటి భూముల మీద రాష్ట్ర ప్రభుత్వాలు విష ప్రయోగం చేయడం చాలా దుర్మార్గమని సిపిఎం పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ నేతలందరూ ఫార్మా రద్దు చేస్తామని వాగ్దానం చేశారు. రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు వెంకట్ రెడ్డి, సీతక్క, వంశి చందర్ రెడ్డి, బట్టి విక్రమార్క, కోదండ రెడ్డి లు నిలబెట్టుకోవాలని సిపిఎం పార్టీ నేతలు ప్రశ్నించారు. అధికారపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట చెప్పడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. ఫార్మా రైతులకు స్పష్టమైన ప్రకటన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల నుండి భూసేకరణ వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఫార్మా రైతులను బిఆర్ యస్ , బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మోసపూరితమైన ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఫార్మా రైతులను మోసం చేసిన పార్టీలను రైతులే గ్రామాల నుండి తరిమికొట్టాలని సిపిఎం నేతలు సవాల్ విసిరారు. భవిష్యత్తులో మేడిపల్లి, నానక్ నగర్, తాడిపత్రి, కురుమిద్ద గ్రామ రైతులను ఏకం చేసి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని సిపిఎం నేతలు సవాల్ సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య, పి అంజయ్య, పి బ్రహ్మయ్య, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కీచురాళ్ల రొద

హైదరాబాద్,మార్చి4 తెలంగాణ కాంగ్రెస్‌లో సన్వయం లోపించిందా ..అంటే ఔననే సమాధానం వస్తోంది. విమర్శలను గట్టిగా తిప్పికొడ్డంలో విఫలం అవుతున్నారు. అలాగే మీనాక్షి నటరాజన్ వచ్చాక వేగంగా పరిణామాలు మారు తున్నాయి. వీటిని ఆధారం చేసుకుని సిఎం రేవంత్ రెడ్డిని మార్చడం ఖాయమని బిజెపినేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఇవన్నీ ఎలా ఉన్నా కాంగ్రెస్‌లో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా ఉన్నారు. అయితే మీనాక్ష నటరాజన్ కొంత కటువుగానే ఉంటానని సంకేతాలు ఇచ్చారు. తీన్మార్ మల్లనన్న పార్టీ నుంచి సస్పెండ్ చేయడం,కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ నివాసంలో మున్నూరు కాపు నేతల సమావేశంపైనా ఆమె గట్టిగానే మందలించారు. ఈ క్రమంలో ఆమె కటువువగా ఉంటే కనీసం పార్టీలో కట్టుబాట్లు అయినా కఠినంగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. ఎవరికి వారు తామే గొప్పఅనుకుంటారు. వాడి పీకుడెంత అన్న ధోరణిలో ఉంటారు. ఇలాంటి సందర్భంలో మీనాక్షి రావడంతో కొంత పార్టీలో ఆందోళన, అలజడి మొదలయ్యిందనే చెప్పాలి. గత కొంతకాలంగా అధికార కాంగ్రెస్ పార్టీ కట్టుబాట్లకు ఆ పార్టీ సీనియర్ నాయకులే తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారు. అధికారం దక్కడంతో తమకు తిరుగు లేదని భావిస్తున్నారు. నిజానికి కెసిఆర్ కుటుంబ పాలన, అహంకారం, బిజెపి నుంచి బండి సంజయ్‌ను మార్చడం ఇత్యాదికారణాల వల్ల కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. అంతేకానీ కాంగ్రెస్‌పై ప్రేమతో ప్రజలు ఓట్లు వేయలేదు. దీనిని విస్మరించిన నేతలు ఇక తమకు తిరుగులేదన్నరీతిలో వ్యాఖ్యలుచేస్తున్నారు. గ్రామస్థాయి లో సమస్యలను విస్మరిస్తున్నారు. అందుకే ఇటీవల హద్దుమీరుతున్న ఈ నాయకుల తీరు పట్ల అధిష్ఠానాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వీరి వైఖరి వల్ల కాంగ్రెస్ పార్టీ ఎ÷–పుడూ ఇంతేనని ప్రజల్లో బలంగా నాటుకున్న అభిప్రాయం మరింత బలపడింది. అందుకే పార్టీ గీత దాటుతున్న వారిని కట్టడి చేయడంలో భాగంగానే రాష్ట్ర పార్టీ ఇంచార్జీగా మీనాక్షి నటరాజన్‌ను నియమించినట్టు చెబుతు న్నారు. తన తొలి సమావేశంలోనే పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని మీనాక్షి నటరాజన్ హెచ్చరించడం ఈ వాదనకు బలం చేకూర్చుతోంది. పార్టీ నేతలను కట్టడి చేయడంలో పూర్వ ఇంచార్జీ దీపాదాసు మున్షీ విఫలం అయిందని అధిష్ఠానం భావించడం వల్లనే కొత్త ఇంచార్జీని నియమించినట్టు పార్టీ వర్గాల సమాచారం. అలాగా మీనాక్షి కూడా కటౌట్లకు, పొగడ్తలకు, సన్మానాలకు దూరంగా ఉంటున్నారు. ఇకపోతే అధికారంలోకి రావడంతో కొందను పదవుల కోసం పట్టుబడుతున్నారు.మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు ఆశించే కొందరు సీనియర్లు పార్టీ పెద్దలను బ్లాక్‌మెయిల్ చేయడానికి వెనుకాడటం లేదన్న వాదనా ఉంది. వీటికి తోడుగా తాజాగా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ కూడా తోడైందని చెబుతున్నారు. పార్టీలో పదవులను పొందాలనుకునే నాయకులు నయానో భయానో పార్టీ పెద్దలను బెదిరించడానికి కుల రాజకీయాలకు తెర లేపారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రివర్గం లో ఎలాగైనా స్థానం సంపాదించే వ్యూహంతో మొదట పార్టీ వైఖరితో సంబంధం లేకుండా సీనియర్ నాయకుడు వివేక్ వెంకటస్వామి పెద్ద ఎత్తునా మాలల సభ నిర్వహించారు. నిజానికి ఆయనింటినుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి ఉన్నా..ఇంకా అసంతృప్తిని ప్రకటిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ప్రశ్నించే విధంగా వివేక్ వెంకటస్వామి తన సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టేలా సభలుపెట్టి సవాల్ విసిరారు. మంత్రివర్గ విస్తరణలో స్థానం సంపాదించడానికే ఆయన కొంత బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్న ఫిర్యాదులు అధిష్ఠానానికి అందాయి. ఈ నేపథ్యంలో ఆయన ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలకు వివరణ ఇచ్చుకోక తప్పలేదని అంటున్నారు. అలాగే ఇటీవల మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ కూడా తన సామాజికవర్గం నేతలతో సమావేశం నిర్వహించి పార్టీ ముఖ్యులపై తీవ్ర ఆరోపణలు చేసారు. సికింద్రాబాద్ బరిలో దానం నాగేందర్‌కు కాకుండా తనకు టికెట్ ఇచ్చి ఉంటే గెలిచేవాడనని అంజన్‌కుమార్ యాదవ్ వ్యాఖ్యనించారు. ఎంపి టికెట్ నిర్ణయం అనేది అధిష్ఠానం తీసుకున్న నిర్ణయమే తప్ప అది రాష్ట్ర నాయకుల నిర్ణయమన్న విషయం కాదన్నది అంజన్‌కుమార్ యాదవ్ వంటి సీనియర్ నాయకుడికి తెలియదనుకోవడానికి లేదు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీని దక్కించుకోవడానికే తన సామాజికవర్గం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ పెద్దలను పరోక్షంగా దారికి తెచ్చుకునే వ్యూహంతోనే అంజన్‌కుమార్ యాదవ్ ఈ సమావేశం ఏర్పాటు చేసి ఉంటారని రాజకీయ పరిశీలకులు కూడా అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికే ఆయన తనయుడు రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. అయినా తనకు కూడాపదవి కావాలన్నది ఆయన కోరిక.అంజన్‌కుమార్ యాదవ్ బాటలోనే మరో సీనియర్ నాయకుడు వి హనుమంతరావు తన సామాజిక వర్గం నేతలతో సమావేశం ఏర్పాటు చేసి పదవులలో తమ సామాజికవర్గం నేతలకు అన్యాయం జరిగిందనే వాదన గట్టిగా వినిపించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి కోసమే విహెచ్ ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు అధిష్టానం పెద్దలు భావిస్తున్నట్టు తెలిసింది. సమావేశానికి విహెచ్ ఆహ్వానించడమే కాకుండా మున్నూరు కాపులకు కాంగ్రెస్ హయాంలో అన్యాయం జరుగుతుందనే విమర్శలు చేయించడాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కోరేలా ఉంది.ఇవన్నీకూడా మీనాక్షి నటరాజన్ అధ్యయనం చేస్తున్నారు.

## గురుకుల పాఠశాలకు కలెక్టర్ గారు వచ్చారు..

ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి






షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 4): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని కమ్మదనం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల మంగళవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా భోజనశాలను నేరుగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నరా లేదా అని పరిశీలించారు. ప్రిన్సిపాల్ ని మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల వసతి గృహాలను, బాత్రూంలను పరిశీలించడం జరిగింది. హాస్టల్ మెస్ కి కావాల్సిన స్టీమ్ కుకింగ్ రిపేర్ కి మరియు కూలిన ప్రహరీ గోడని తిరిగి కట్టించాలని స్థానిక తాసిల్దార్ కు సూచించడం జరిగింది. భోజనశాల పరిశుభ్రత దగ్గరుండి చూశారు. మెను సక్రమంగా ఫాలో అవుతున్నారా అనీ ఆరా తీసారు. మెస్ ఇంచార్జ్ కేర్ టేకర్ శివజ్యోతిని అన్ని వివరాలు అడిగి తెలుసుకుని. ప్రిన్సిపాల్ కే. విద్యుల్లత తో మాట్లాడి పలు సూచనలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

## భక్తులకు అండగా పరమాత్ముడు!



తిరుమల,మార్చి4 భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి కలిగిన వారికి ఏదో రూపంలో అండగా ఉం టూనే ఉంటారు. శరణాగతి కోరు కుంటే అభయం ఇస్తుంటాడు. భక్తితో తనను శరణు వేడుకున్న వారికి అండగా ఉంటానని మన పురాణాలు, ఉపనిశత్తులు చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లా దాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమ వుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగు తోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయా లని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండ ˇడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూ పమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతు న్నాయి. భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్త్వా న్నీ, లక్షణాల్నీ విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరిం చింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మాన వునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితˇమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్న మైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతˇత్వాన్ని అలవర్చుకుంటే భగవం తుడు వశమవుతాడని పురా ణాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమింˇడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాస నాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు . అనంతమైన భగవత్తత్త్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్త్వాలుగా కనిపిస్తాడు.